


# క్రీస్తు ఐశ్వర్యము

**యేసయ్య ఘనమైన నామమునకు మహిమ కలుగును గాక!**

**ములవాక్యం : 2 కొరింథీ 8:9** మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు కృపను ఎరుగుదురుగదా? ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్ర్యమువలన ధనవంతులు కావలెనని మీ నిమిత్తము దరిద్రుడాయెను.

**మీరు ఐశ్వర్యవంతులగునట్లు ఆయన మీ నిమిత్తం దరిద్రుడాయెను.**

1. **శోధింపశక్యము కాని ఐశ్వర్యము.**

   **ఎఫెసీ 3:10** **శోధింపశక్యము కాని క్రీస్తు ఐశ్వర్య మును** అన్యజనులలో ప్రకటించుటకును,

2. **కృప చూపుటకు ఐశ్వర్యవంతుడు.**

   **రోమా 10:12** యూదుడని గ్రీసు దేశస్థుడని భేదము లేదు; ఒక్క ప్రభువే అందరికి ప్రభువై యుండి, తనకు ప్రార్థనచేయువారందరియెడల **కృప చూపుటకు ఐశ్వర్యవంతుడై యున్నాడు.**

3. **ఆయన ఆశీర్వాదము ఐశ్వర్యమిచ్చును.**

   **సామె 10:22** **యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యమిచ్చును** నరుల కష్టముచేత ఆ యాశీర్వాదము ఎక్కువ కాదు.

4. **యెహోవా భయమే ఐశ్వర్యము.**

   **యెషయా 33:6** నీ కాలములో నియమింపబడినది స్థిరముగా నుండును రక్షణ బాహుళ్యమును బుద్ధిజ్ఞానముల సమృద్ధియు కలుగును **యెహోవా భయము వారికి ఐశ్వర్యము.**

5. **జనములు ఐశ్వర్యమును అనుభవిస్తారు.**

   **యెషయా 61:6** మీరు యెహోవాకు యాజకులనబడుదురు వారు మా దేవుని పరిచారకులని మనుష్యులు మిమ్మును గూర్చి చెప్పుదురు **జనముల ఐశ్వర్యమును మీరు అనుభవింతురు** వారి ప్రభావమును పొంది అతిశయింతురు.

6. **ఐశ్వర్యము జల ప్రవాహము వలె పొర్లి వస్తుంది.**

   **యెషయా 66:12** యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు ఆలకించుడి నదివలె సమాధానమును ఆమెయొద్దకు పారజేయుదును **మీరు జనముల ఐశ్వర్యము అనుభవించునట్లు ఒడ్డుమీద పొర్లిపారు జలప్రవాహమువలె మీయొద్దకు దానిని రాజేతును** మీరు చంకను ఎత్తికొనబడెదరు మోకాళ్లమీద ఆడింపబడెదరు.




7. మంటి ఘటములలో మహిమైశ్వర్యము.

2 కొరింథీ 4:7 అయినను ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదైయుండునట్లు మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు.

8. దరిద్రులమై ఇతరులకు ఐశ్వర్యము కలుగజేయువారము.

2 కొరింథీ 6:10 దుఃఖపడిన వారమైనట్లుండియు ఎల్లప్పుడు సంతోషించువారము; దరిద్రులమైనట్లుండియు అనేకులకు ఐశ్వర్యము కలిగించువారము; ఏమియు లేనివారమైనట్లుండియు సమస్తమును కలిగినవారము

9. అవసరాలు తీర్చే ఐశ్వర్యము.

ఫిలిప్పీ 4:19,20 కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును. మన తండ్రియైన దేవునికి యుగయుగములకు మహిమ కలుగును గాక. ఆమేన్.

10. శ్రద్ధ గల వాడు ఐశ్వర్యవంతుడగును .

సామె 10:4 బద్ధకముగా పనిచేయువాడు దరిద్రుడగును శ్రద్ధగలవాడు ఐశ్వర్యవంతుడగును.

11. యెహోవా కార్యము అశ్రద్ధగా చేయువాడు శాపగ్రస్తుడు .

యిర్మీయా 48:10 యెహోవా కార్యమును అశ్రద్ధగా చేయువాడు శాపగ్రస్తుడగును గాక రక్తము ఒడ్చకుండ ఖడ్గము దూయువాడు శాపగ్రస్తుడగును గాక.

12. అశ్రద్ధ చేయకుడి.

2 దిన 29:11 నా కుమారులారా, తనకు పరిచారకులైయుండి ధూపము వేయుచుండుటకును తన సన్నిధిని నిలుచుటకును, తనకు పరిచర్య చేయుటకును యెహోవా మిమ్మును ఏర్పరచుకొనెను గనుక మీరు అశ్రద్ధచేయకుడి.